సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ లక్ష్మీప్రసన్న

పరిసరాలను పరిశీలిస్తున్న డాక్టర్ లక్ష్మీప్రసన్న

నడిగూడెం, జూలై 13 : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. మండల పరిధిలోని తెల్లబెల్లి గ్రామంలో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి రక్త పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ మహేశ్, వైద్య సిబ్బంది కళావతి, విజయ్‌కుమార్, ఆరోగ్య కార్యకర్తలు మంజుల, కృష్ణమూర్తి, మంగ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి : ధనలక్ష్మి

కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులతో కలిసి మొక్క నాటుతున్న ధనలక్ష్మి

మోతె, జూలై 13 : ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రత్యేకాధికారి ధనలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో శనివారం కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు వర్షాలు అధికంగా కురిసేందుకు మొక్కలు ఎంతో దోహదపడుతాయన్నారు. అడువులు ఎక్కువగా ఉన్నచోటే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని గుర్తు చేశారు. మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కాలుష్యం వల్ల కలిగే పరిణామాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులున్నారు.

వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతం

సామూహిక సీమంతం నిర్వహిస్తున్న వాసవి వనితాక్లబ్ సభ్యులు

బొడ్రాయిబజార్, జూలై 13 : వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో 30మంది గర్భిణులకు శనివారం స్థానిక బాలాజీ కన్వెన్షన్ హాల్‌లో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు పట్టు వస్త్రాలు సమర్పించి పండ్లు, పోషకాహారం కలిగిన కిట్‌ను అందించారు. అనంతరం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని మహిళలకు గోరంటాకు మహోత్సవం నిర్వహించారు. వాసవిక్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వనితాక్లబ్ అధ్యక్షురాలు పసుపర్తి జ్యోతి మాట్లాడుతూ గర్భిణులకు సీమంతం వేడుక వారికి అనందాన్ని కలిగించడంతో పాటు పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి నేషనల్ సెక్రటరీ పబ్బతి వేణుమాధవ్, ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య, జాయింట్ సెక్రటరీ బిక్కుమళ్ల కృష్ణ, ఐపీసీ గుండా ఉపేందర్ వనిత, క్లబ్ ఆర్సీ గుండా సుధా మాధురి, వాసవిక్లబ్ జడ్పీ పసుపర్తి కృష్ణమూర్తి, ఐపీసీలు తల్లాడ సోమన్న, రాచకొండ శ్రీనివాస్, ఆర్సీలు మిర్యాల వెంకటేశ్వర్లు, మిట్టపల్లి రమేశ్, బెలిదే శ్రీనివాస్, గునగంట్ల విద్యాసాగర్, వాసవి వనితా క్లబ్ సెక్రటరి వెంపటి విజయ, ట్రెజరర్ నల్లపాటి రమాదేవి, పాస్ట్ ప్రెసిడెంట్లు, అన్ని క్లబ్‌ల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, ట్రెజరర్లు, దాతలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను కొనసాగించాలి : సీఐటీయూ

నూతనకల్, జూలై 13 : 65 సంవత్సరాలు నిండిన అంగన్‌వాడీ ఉద్యోగులను జూలై 1 నుంచి విధుల్లోకి రావొద్దని ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం.. జీఓ నంబర్ 10ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకుడు యాదగిరి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒకవేళ వారిని విధుల నుంచి తొలగిస్తే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి వేతనంలో సగం పింఛన్ అందించాలని కోరారు. ఆ సంఘం నాయకులు సుధాకర్, ఏడుకొండలు, సైదులు, వీరయ్య, అయిలయ్య, వెంకన్న ఉన్నారు

శ్రీయుత సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
హుజూర్‌నగర్
OP No.1 of 2024
Between
టాకూరు శోభాబాయి
టాకూరు మహేందర్‌సింగ్ పిటీషనర్స్
మరియు
1.టాకూరు దివ్యశ్రీ
2.డిప్యూటి DMHO కోదాడ
3. DMHO సూర్యాపేట
4.బ్రాంచి మేనేజరు-ముత్తుట్ ఫైనాన్స్ రెస్పాండెంట్స్
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పైన పేర్కొనబడిన పిటీషనర్లు "Succession Certificate" పై కోర్టు వారి ఎదుట దావా దాఖలు చేసినారు, ఈ విషయములో ఎవరికైన ఎలాంటి అభ్యంతరాలు ఉన్న ది. 11.09.2024 తేదీన పై కోర్టువారి ఎదుట ఉ॥10.30 ని॥లకు స్వయంగా కాని వకీలు ద్వారా కాని హాజరు కాగలరు. లేని యెడల కోర్టు వారు కేసు విషయములో ముందుకు సాగుదురు.
(కోర్టు వారి అనుమతితో)
Date: 13-07-2024
సి హెచ్.రఘురామారావు
డి.శ్రీనివాసరావు
H.No.28-729
విద్యానగర్, మిర్యాలగూడ
నల్లగొండ జిల్లా

రైతు భరోసా త్వరగా అందించాలి : మల్లయ్య

నూతనకల్, జూలై 13 : తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులు త్వరగా అందించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య అన్నారు. మండలకేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిసెంబర్ 9న సోనియా గాంధీ పుట్టిన రోజున రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పటి వరకు చేయలేదని ఆరోపించారు.

సకాలంలో రైతులకు పెట్టుబడి సాయం అందించకపోవడమే కాకుండా అభిప్రాయ సేకరణ అంటూ రోజుకో జిల్లా తిరుగుతూ కాలయాపన చేస్తున్నారన్నారు. వానకాలం సీజన్‌కు రావాల్సిన రైతు భరోసా డబ్బులు అందక పోవడంతో చిన్న, సన్నకారు రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు బోయిన మహేశ్, మొగుళ్ల వెంకన్న, వీరమల్ల యాదగిరి, వీరుయాదవ్, ఏర్పుల లింగయ్య, అయోద్య, నగేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ప్లాట్ అమ్మబడును
కోదాడ బస్టాండ్ పక్కన, మాత నగర్ వాటర్ ట్యాంక్ అపోజిట్‌లో గల ఓపెన్ ప్లాట్ అమ్మబడును. వివరాలకు సంప్రదించగలరు సెల్:6302986551, 8897494829.
NLG-

లింకు డాక్యుమెంట్ పోయినది
పత్తిపాక నాగేశ్వరి, భర్త మురళి, గ్రామం తుల్జారావుపేట మండలం చివ్వెంల జిల్లా సూర్యాపేట అను పేరుగల సర్వే నెంబరు 59లో 182 గజాల రిజిస్టర్ లింక్ డాక్యుమెంట్ నెంబర్ 2495/1996 ది:11.7.1996 అను డాక్యుమెంటు అనంతారం నుండి పెన్‌పహాడ్ వెళుతుండగా మార్గం మధ్యలో పోయినది. దొరికినవారు సంప్ర: సెల్:9848474940.
NLG-

PLOT FOR SALE
★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327685

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

దారంతా గతుకులు!

గుంతల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా ఉన్న పసునూరు - మామిడిపల్లి లింక్ రోడ్డు

నాగారం, జూలై 13 : మండల పరిధిలోని పసునూరు స్టేజీ నుంచి ఆదర్శ పాఠశాల మీదుగా మామిడిపల్లి రోడ్డుకు కలిసే లింక్ రోడ్డు అధ్వాన్నంగా మారింది. ఈ రోడ్డు మధ్యలో పస్తాల గ్రామం కూడా కలుస్తుండడంతో నిత్యం పాఠశాల విద్యార్థులు, వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. తుంగతుర్తి నుంచి మామిడిపల్లికి వెళ్లే వ్యాపారస్తులు సైతం ఇదే రోడ్డున వెళ్తుంటారు. ఇక్కడ గతంలో వేసిన బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని నామ రూపాల్లేకుండా పోయింది. పలుచోట్ల కంకర తేలి ప్రమాదకరంగా ఉంటే, ఇంకొన్నిచోట్ల పెద్ద గుంతలు ఏర్పడి అందులో వర్షం నీరు నిండింది. ఆదర్శ పాఠశాల విద్యార్థులను కలిసేందుకు వచ్చే తల్లిదండ్రులతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాలకులు, అధికారులు సమస్యను గుర్తించి వెంటనే కొత్త బీటీ రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదే విషయమై ఆర్అండ్‌బీ ఏఈ యుగంధర్‌ను వివరణ కోరగా.. పసునూరు స్టేజీ నుంచి మామిడిపల్లి రోడ్డు వరకు సుమారు 8 కిలోమీటర్లు బీటీ రోడ్డుకు ఇప్పటికే ప్రపోజల్ పంపామని, అనుమతులు రాగానే టెండర్ వేసి పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

మోస్తరు వర్షం

సూర్యాపేట రూరల్, జూలై 13 : గత రెండ్రోజులుగా సూర్యాపేటలో మోస్తరు వర్షం కురుస్తున్నది. దీంతో ఇప్పటికే వేసిన ఆరుతడి పంటలకు ఊతమొచ్చినట్లయ్యిందని రైతులు అంటున్నారు. భారీ వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండి, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నాగారం, జూలై 13 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి చెందిన మాలోతు వినోద్, తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన కార్తీక్ మండల పరిధిలోని పసునూరు గ్రామం నుంచి అక్రమంగా తరలిస్తున్న 4 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శనివారం పట్టుకున్నారు. మండలంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకట్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కార్తీక్, వినోద్ ఇద్దరు గ్రామాల్లో తిరుగుతూ తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో పసునూరు నుంచి బియ్యం తీసుకెళ్తున్నారన్న సమాచారంతో దాడులు జరిపి ఇరువురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ వెంకటరాములు, రైటర్ శేఖర్, కానిస్టేబుళ్లు ఎల్లయ్య, వీరన్న పాల్గొన్నారు.

లంబాడీల ఐక్యవేదిక మండల కార్యదర్శిగా రాజేశ్

నూతనకల్, జూలై 13 : లంబాడీల ఐక్యవేదిక మండల కార్యదర్శిగా మండలపరిధిలోని మాచనపల్లి గ్రామం గుగులోతు తండాకు చెందిన గుగులోతు రాజేశ్‌నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేశ్‌నాయక్ తెలిపారు. రాజేశ్ మాట్లాడుతూ లంబాడీల హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనునాయక్, వీరునాయక్, అభిలాష్‌నాయక్, కోట్యానాయక్, సురేశ్‌నాయక్ ఉన్నారు.

58 ఏండ్లు నిండిన వారికి పింఛన్ ఇవ్వాలి : సీపీఎం

గరిడేపల్లి, జూలై 13 : 58 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం వెంటనే వృద్ధాప్య పింఛన్లు అందించాలని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. మూడేండ్లుగా నూతన పింఛన్లు మంజూరు కాకపోవడంతో అర్హులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జాప్యం లేకుండా రేషన్ కార్డులు కూడా అందించాలని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే నెరవేర్చాలని కోరారు.

విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

మఠంపల్లి, జూలై 13 : మండల కేంద్రంలోని చౌటపల్లి గ్రామంలో శనివారం విద్యుదాఘాతంతో గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన వల్లపుదాసు మట్టయ్యకు చెందిన గేదె పొలంలో మేస్తుండగా విద్యుత్ తీగలు తెగి మీద పడి మరణించినట్లు తెలిపారు. గేదె విలువ రూ.50వేలు ఉంటుందని పేర్కొన్నాడు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : సీఐ రాము

కోదాడ మున్సిపల్ కార్యాలయం వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

కోదాడ రూరల్, జూలై 13 : వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని సీఐ రాము అన్నారు. పట్టణంలోని పలు కూడళ్లలో శనివారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎస్ఐ రంజిత్‌రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, చారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సాగర్ సిమెంట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ రమణమూర్తి

మఠంపల్లి, జూలై 13 : మండల కేంద్రంలోని సాగర్ సిమెంట్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సిబ్బంది మాన్‌ఫోర్ట్ హైస్కూల్‌లో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సాగర్ సిమెంట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ రమణమూర్తి మాట్లాడుతూ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ఉచితంగా శిబిరాలు ఏర్పాటు చేసి విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా చేసి, మందులు అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సాగర్ సిమెంట్స్ ప్రతినిధులు, ప్రిన్సిపల్ బ్రదర్ వినోద్‌కుమార్‌రెడ్డి, ఆదూరి కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ రంగయ్య వర్ధంతి

రంగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నేరేడుచర్ల, జూలై 13 : సీపీఎం సీనియర్ నాయకుడు, అమరజీవి కామ్రేడ్ మొగిలిచర్ల రంగయ్య 12వ వర్ధంతిని శనివారం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక అరిబండి భవన్‌లో ఆయన చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంగయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేశ్, నాయకులు కుంకు తిరుపతయ్య, ఆనగంటి మీనయ్య, నీలా రామ్మూర్తి, ఎడ్ల సైదులు, సట్టు శ్రీను, సతీశ్, శ్రీను తదితరులున్నారు.

ప్రభుత్వ దవాఖానలో సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ మాస్ లైన్

మాట్లాడుతున్న వాసా పల్లయ్య

నేరేడుచర్ల, జూలై 13 : మున్సిపాలిటీలోని ప్రభుత్వ దవాఖానలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కన్వీనర్ వాసా పల్లయ్య కోరారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ దవాఖానలో సరిపడా సిబ్బంది లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో సిబ్బందిని నియమించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సత్తెమ్మ, మౌలాబి, పావని, లక్ష్మి, రమణ, చెన్నమ్మ, ఫాతిమ, జాన్వి, రంగయ్య, లక్ష్మయ్య

నాణ్యమైన నీరా అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్: మర్రూర్‌లో మొక్కకు నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, పక్కన ఎక్సైజ్ సీఐ మల్లయ్య

నకిరేకల్, జూలై 13 : ప్రజలకు నాణ్యమైన నీరా అందించడమే లక్ష్యంగా ప్రతి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మూడు, నాలుగు గ్రామాల్లో సొసైటీ స్థలాల్లో తాటి, ఈత వనాలను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నకిరేకల్ మండలం మర్రూర్‌లో కంఠమహేశ్వర స్వామి ఆలయ ఆవరణలో శనివారం వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈత మొక్కను నాటి నీళ్లు పోశారు. అనంతరం మాట్లాడుతూ మొక్కలను నాటి వాటిని సంక్షరించాల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖపై ఉందన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ వనానికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందిస్తామన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, ఎక్సైజ్ సీఐ మల్లయ్య, ఏపీఓ రమణయ్య, ఎక్సైజ్ ఎస్ఐలు భానుప్రకాశ్, ఎస్‌కే చాంద్‌బీ, పీఏసీఎస్ చైర్మన్ నాగుల వంచ వెంకటేశ్వరరావు, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, బచ్చుపల్లి గంగాధర్‌రావు, గౌడ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి

కట్టంగూర్, జూలై 13 : అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళి అన్నారు. ఉపాధి కరువై ఆత్మహత్య చేసుకున్న కట్టంగూర్‌కు చెందిన ఏలె శంకరయ్య కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా శంకరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. ఉపాధి కరువై అప్పుల బాధతో ఎనిమిది మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వ పట్టించుకోవడం లేదని విమర్శించారు. మృతుని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బొమ్మగాని ప్రసాద్, బొమ్మ రాములు, గంజి శంకరయ్య శ్రీను ఉన్నారు.

'నిరుద్యోగ కళాకారుల సభను జయప్రదం చేయాలి'

మునుగోడు, జూలై 13 : మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించే నిరుద్యోగ కళా కారుల సభను జయప్రదం చేయాలని తెలంగాణ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పందిరి సైదులు అన్నారు. మండల కేంద్రంలో శనివారం కళాకారుల సమావేశంలోపాల్గొని ఆయన మాట్లాడారు. జిల్లాలోని ఉద్యమ నిరుద్యోగ కళాకారులు ఈ సభకు హాజరు కావాలని కోరారు. సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీమప్రసాద్, నాయకులు వనం లింగయ్య, మాల్గ యాదయ్య, కోడి రాములు, నర్సింగ్‌రావు, రవీందర్, రాములు, సైదులు పాల్గొన్నారు.

శివాలయంలో జూనియర్ సివిల్ జడ్జీల ప్రత్యేక పూజలు


జడ్జీలకు స్వాగతం పలుకుతున్న అర్చకులు, అధికారులు

మేళ్లచెర్వు, జూలై 13 : మండలంలోని స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో కోదాడ, మహేశ్వరం జూనియర్ సివిల్ జడ్జీలు భవ్యశ్రీ, అపర్ణ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, అభివృద్ధి కమిటీ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి వారికి స్వాగతం పలికి శేషవస్త్రంతో సత్కరించారు. అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ వారికి ఆలయ విశిష్టతను వివరించి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ పరమేశ్, సిబ్బంది కొండారెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి క్ష్మీనరసింహస్వామి ఆలయంలో జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ, భవ్య ప్రత్యేక పూజలు చేశారు. వారి మెంట రెండో అదనపు జిల్లా కోర్టు సూపరిండెంట్ తాటి విజయ భాస్కర్‌రెడ్డి, హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపరిండెంట్ పానుగోతు సైదానాయక్ ఉన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

హుజూర్‌నగర్‌లో ప్రమాదకంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

హుజూర్‌నగర్, జూలై 13 : పట్టణంలోని 21వ వార్డులో గాంధీ కిరాణం సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ సీసీ రోడ్డుకు ఎదురుగా ఉంది. చుట్టూ కంచె లేకపోవడంతో పాటు దిమ్మె కూడా చాలా తక్కువ ఎత్తులో ఉంది. ఆ దారిలో నిత్యం చిన్నారులు, విద్యార్థులు, మూగ జీవాలు తిరుగుతూ ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయపడుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ చెట్లు తొలగించి, దిమ్మె ఎత్తు పెంచి, కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పారిశుధ్య కార్మికుల మండల కమిటీ

నూతన కమిటీని సన్మానిస్తున్న కార్మికులు

మఠంపల్లి, జూలై 13 : పారిశుధ్య కార్మికుల మండల నూతన కమిటీని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా భూక్యా సైదా, ఉపాధ్యక్షుడిగా మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా బత్తుల వీరస్వామి, సహాయ కార్యదర్శిగా అబ్దుల్ రహీమ్, కోశాధికారిగా రూపావత్ భిక్షం, సలహాదారులుగా బలశౌరిని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది ఇంటి రవి, ధరావత్ మోతీలాల్, మంగళపల్లి మైసయ్య, సంతోషం, నాగలక్ష్మి, నాగయ్య, వెంకటేశ్వర్లు, నరేశ్, పాండు తదితరులున్నారు.

కస్టమర్ సంతకం ఫోర్జరీతో రూ.2లక్షల రుణం

- సూర్యాపేటలో ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ మోసం
- న్యాయం చేయాలని బాధితుల ఆందోళన

బొడ్రాయిబజార్, జూలై 13 : బంగారం తాకట్టు పెట్టి ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో లోన్ తీసుకుంటే దానిపై కంపెనీ మేనేజర్ ఫోర్జరీ సంతకాలతో అధిక వడ్డీకి మరింత డబ్బు తీసుకొని మోసం చేశారని సూర్యాపేటకు చెందిన బుర్రి శ్రీనివాస్, సరస్వతి దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. 15నెలల క్రితం జిల్లా కేంద్రంలోని ఇండెల్ మనీ ప్రైవేట్ లిమిటెడ్‌లో బంగారం తాకట్టు పెట్టి రూ.1.10పైసల వడ్డీకి రూ.18లక్షలు లోన్ తీసుకున్నారు. తరువాత సంస్థ మేనేజర్ వారికి తెలియకుండా కంపెనీ ఆప్షన్స్ ద్వారా శ్రీనివాస్ దంపతుల సంతకాలు ఫోర్జరీ చేసి రూ.2.50పైసల అధిక వడ్డీతో వారి లోన్‌పై రూ.2లక్షల రుణం అదనంగా తీసుకుంది. ఇదిలా ఉండగా ఇటీవల సంస్థ నుంచి శ్రీనివాస్‌కు ఫోన్ కాల్ చేసి మీ వడ్డీ విపరీతంగా పెరిగిందని.. వెంటనే డబ్బు కట్టి బంగారం విడిపించుకోవాలని లేని పక్షంలో వేలం వేస్తామని చెప్పడంతో వెంటనే కంపెనీకి వచ్చి విచారణ చేపట్టగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. తాము తీసుకున్న రుణానికి సంస్థ మేనేజర్ అడ్డ దారిలో తీసుకున్న రుణంతోడు కావడంతో మొత్తం వడ్డీ రూ.9లక్షలకు చేరింది. అసలుతో కలిపి మొత్తం రూ.30 లక్షలు అయ్యింది. కంగుతిన్న శ్రీనివాస్ దంపతులు చేసేదిలేక లోన్ రెన్యూవల్ చేసి రూ.7లక్షలు చెల్లించారు. మరో రూ.3లక్షలు చెల్లించాలని లేదంటే బంగారం వేలం వేస్తామని కంపెనీ ప్రతినిధులు బెదిరించారు. ఈ విషయమై సంస్థ జోనల్ ఇన్‌చార్జి, ఏరియా మేనేజర్‌కు ఫిర్యాదు చేయగా వారి విచారణలో బ్రాంచ్ మేనేజర్ ఫోర్జరీ చేసి రుణం తీసుకున్న సంగతి వాస్తవేమేనని తేలింది. ఆమెపై సంస్థ శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, కానీ బాధితుల నగదు విషయంలో చేసేది లేదని చేతులెత్తేశారు. ఈ సందర్భంగా శనివారం ఇండెల్ మనీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కార్యాలయం